18 వసంతాల
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్



బద్వేలు, మేజర్‌న్యూస్ : కర్నూల్ రేంజ్ పరిధిలోనీ పోలీస్ స్టేషన్లో తనిఖీలో భాగంగా గురువారం బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు చేశారు. ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణంలో పరిసరాల పరిశీలించి పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలుసూచనలు చేశారు. అనంతరం స్టేషన్ పరిధిలోని కేసుల రికార్డులు పరిశీలించారు. విజిట్ లో భాగంగా ఆయనతోపాటు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, బద్వేల్ అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్ మైదుకూరుసీఐ ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## ముంపు ప్రాంతాలలో సహాయక చర్యల్లో కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : విజయవాడ జక్కంపూడి వరద ప్రాంతాల్లో మూడవరోజు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి పర్యటిస్తూ పలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు గత కొన్ని రోజులుగా విజయవాడ ప్రాంతంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజల పడుతున్న కష్టాలను తీర్చేందుకు తన వంతు సేవా కార్యక్రమాలు చేసేందుకు ఆయన గత మూడు రోజుల నుంచి ఆ ప్రాంతంలో ప్రకటిస్తున్నారు, అక్కడే ఉంటూ ప్రభుత్వం నుండి నిత్యావసర సరుకులు, ఆహారం, మెడిసిన్స్ అందుతున్నాయా లేదా అని ప్రజల ద్వారా తెలుసుకుంటూ, అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలందరికీ సహాయం అందేలాగా చేస్తూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుంది అని, భయపడాల్సిన అవసరం లేదని ప్రజలకు భరోసానిచ్చారు. అనంతరం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర్ రావు తో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లి అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు.







## డీఐజీ కోయ ప్రవీణ్‌ను కలిసిన రితీష్ రెడ్డి



బద్వేలు, మేజర్‌న్యూస్ :బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు వచ్చిన కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ గారిని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి బద్వేల్ పట్టణంలోని సమస్యలపై వివరించారు. అనంతరం శాలువాద సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు మంచురీ సూర్య నారాయణ రెడ్డి, బద్వేల్ పట్టణ మండల పార్టీ అధ్యక్షుడు 5లో




## వరద బాధితులకు రూ. 3 లక్షల విరాళం

సీఎంకు చెక్కు అందజేసిన రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్

వార్త 8లో

## వీర రాజకీయ జీవితానికి తెరపడింది 5లో

# ప్రజల కోసం పాటుపడే వ్యక్తి పవన్ కళ్యాణ్ : వివేక్, జగదీష్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: పవన్ కళ్యాణ్ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడని వరద బాధితులకు 6 కోట్ల రూపాలను సొంత నిధుల నుండి అందజేశారని, గురువారం యర్రగుంట్ల జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి వివేక్, నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ అన్నారు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ ఇస్తానని చూస్తుంటే దేశంలో ఇలాంటి నాయకులు ఉంటారా అని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్లోని వరదల్లో ఇబ్బందులు పడిన 400 పంచాయతీలకు లక్ష రూపాయలు చొప్పున 4 కోట్లు ఇవ్వడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వరద బాధిత సహాయార్థం కోటి రూపాయలు, తెలంగాణ వరద బాధిత సహాయార్థం కోటి రూపాయలు ఇవ్వడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. అన్నమయ్య డ్యాం బాధితులకు తోడుగా నిలబడే విధంగా గత నెలలో పవన్ కళ్యాణ్ స్వయంగా డ్యాం ప్రాంతాన్ని సందర్శించి వారి ఆవేదనని వారి కష్టాన్ని తెలుసుకుని, వారికి త్వరలో ముఖ్యమంత్రిని కలిసి న్యాయం చేస్తామని తెలిపారు. రాబోవు రోజుల్లో కడప జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పారిశ్రామిక అభివృద్ధి పై దృష్టి పెట్టాలా ఒక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. పారిశ్రామిక విస్తరణ చేసి యువతకి ఉద్యోగ కల్పన చేశారా రానున్న రోజుల్లో సరికొత్త ప్రణాళిక చేస్తామని వివరించారు.

## పోరుమామిళ్ల చెరువుకు నీటిని విడుదల చేయండి

### మాజీ ప్రభుత్వ సలహాదారులు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల చెరువుకు తెలుగు గంగ నీటిని వెంటనే విడుదల చేయాలని మాజీ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కోరారు. ప్రస్తుతం వర్షం ద్వారా పోరుమామిళ్ల చెరువుకు నీరు రాలేదన్నారు. గత నెల రోజుల నుండి పోతిరెడ్డిపాడు నుండి తెలుగుగంగా కాలు వకు నీరు రావడం జరుగుతుందన్నారు. బద్వేల్ నియోజకవర్గం లోని అతి పెద్ద చెరువు పోరుమామిళ్ల చెరువు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించబడ్డ ఈ చెరువుకు వేల ఎకరాలు పారుదల కింద అనేక చిన్న చెరువులకు నీటిని సరఫరా చేస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాలలో వర్షాల వల్ల, తెలుగు గంగ కాలువ ద్వారా పోరుమామిళ్ల చెరువులో నీరు పుష్కలంగా ఉండేవి. అందువల్లనే ఈ ప్రాంతంలో త్రాగునీటి సమస్య లేకుండా ఉండేది. ప్రస్తుతం చాలా గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉన్నందున అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు చొరవ తీసుకొని త్వరగా పోరుమామిళ్ల చెరువుకు నీరు వచ్చే విధంగా చూడాలని, అలాగే రైతులందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు.

## ఇళ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: పేదల ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇళ్ల నిర్మాణ కాలనీలను తులసిరెడ్డి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ మానవుని కనీస అవసరాలన్నారు. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అన్నారు పెద్దలు.. సొంత ఇల్లు కట్టు కోవడం సామాన్యునికి ఎంత కష్టమో దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం కింద అందరికీ ఇళ్లు సుత్రాన్ని చేర్చి పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. అప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పేర్లతో పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నాయన్నారు. 2004-14 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వాలు 60 లక్షల ఇళ్లు పేదలకు నిర్మించినట్లు వెల్లడించారు. అయితే టిడిపి, వైకాపా ప్రభుత్వాలు ఈ పథకాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రత్యేకించి జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. వన్ టైం సెటిల్మెంట్ పేరుతో అప్పటికే నిర్మించిచ్చిన ఇళ్లపై రూ. 5 వేల కోట్లు పేదల నుండి వసూలు చేసిందన్నారు. ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని మేనిఫెస్టోలో చెప్పి కేవలం లక్ష ఇళ్లు కూడా నిర్మించలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ. 1.80 లక్షలు ఏమాత్రం సరిపోవడం లేదని, ఎక్కువ వడ్డీకి అప్పు తెచ్చి లబ్ధిదారులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. ప్రభుత్వం మారి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చాక ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ఆగిపోయిందన్నారు. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, మంజూరు కాని ఉన్న అర్హులకు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అమర్, ఉత్తన్న, రామకృష్ణ, సుబ్బరాయుడు, వెంకటేష్, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## భాగవతులకు పించన్ సౌకర్యం కల్పించాలి



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: రాయలసీమ ప్రాంతంలో ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధిస్తున్న భాగవతులను గుర్తించి వారికి సామాజిక భద్రతా పథకం కింద పింఛన్ అందజేయాలని రాయలసీమ భక్త సమాజం మీడియా సమన్వయకర్త బాలకృష్ణారెడ్డి కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ పరిధిలో మొత్తం 20 భక్త సమాజములు ఉన్నాయన్నారు. ఇందులో 5000 మంది భాగవతులు ఆధ్యాత్మిక ప్రవచనాలను వల్లిస్తున్నారన్నారు. రామాయణం భాగవతం పఠనం చేయడం వీరి నిత్య కృత్యం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని, వారిని భక్తి మార్గంలో చైతన్యం నింపేందుకు కృషి చేస్తుంటారని తెలిపారు. నేటి నాగరిక సమాజంలో హిందూ సంస్కృతి సంప్రదాయాలు సన్నగిల్లకుండా భాగవతం రామాయణం పఠనం ద్వారా అందరిని చైతన్య పరచడం భాగవతుల ప్రధాన లక్ష్యం అన్నారు. సమాజ హితం కోసం కృషి చేస్తున్న భాగవతులకు కళాకారుల కింద పింఛన్ అందజేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంఘాలు, మేధావులు, సామాజిక విశ్లేషకులు చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం కూడా స్పందించాలని బాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## వినాయకునికి పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్



యర్రగుంట్ల,మేజర్‌న్యూస్: పట్టణం నడివురులోనీ వినాయక ఘనంగా గురువారం రోజున విగ్రహానికి, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



ప్రొద్దుటూర్ రూరల్, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వినాయక నగర్ వరకు నిర్వహించారు. ఆత్మహత్యల నివారణ గురించి ప్రజలలో అవగాహన పెంపొందించడానికి జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ సభ్యులు ఈ ర్యాలిని నిర్వహించారు, ఈ ర్యాలీలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వై.హిమదేవి, ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సిడి, పాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు. మానసిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ కవిత ప్రసన్న జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ సభ్యులు ఎస్. రాధికా, కె శిల్ప ,భాస్కర్ , సుమన్ బాబు , పవన్ కుమార్. మరియు , శ్రీనివాస ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ , సాధన నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ,సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మానసిక వైద్యాధికారి డాక్టర్ కవిత ప్రసన్న మాట్లాడుతూ ఆత్మహత్య ల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలి అన్నారు, పర్శుల ఆలోచన విధానంలో మార్పు రావాలి,చిన్న చిన్న సమస్యలకు ఆత్మహత్య వరకు పోరాదు, ఆత్మహత్యలను నూరు శాతం నివారించవచ్చు దీనికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల కు ఆత్మహత్య ల నివారణ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థుల కు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టరు హిమదేవి మరియు ఆర్‌బిఎస్‌కె, ఎన్‌సిడి పి,ఓ. డాక్టర్ రమేష్ బాబు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు బహుమతులు అందజేశారు.

## పంటలోపురుగు ఉధృతిని అరికట్టాలి

### కడప ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ అంకయ్య కుమార్




రాజుపాళెం, మేజర్‌న్యూస్: సాగైనా పత్తి జొన్న మొక్కజొన్న పంటలో పురుగు ఉధృ తిని గమనించి అందుకు అనుగుణంగా సస్య రక్షణలు పాటిస్తే మంచి దిగుబడులను సాధిం చవచ్చ నికడప ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్త డాక్టర్ కె.అంకయ్య కుమార్ పేర్కొన్నారు. గురు వారం మండల కేంద్రమైన రాజుపాళెంలో క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించారు. చిన్న శెట్టి పల్లె గ్రామంలోని ఆర్‌బికే కేంద్రంలో జిల్లా రిసోర్స్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో పలు సూచనలు సలహాలు అందించారు. ప్రస్తుత కాలంలో పత్తి పంటపై గులాబీ రంగు పురుగు,(పింక్ బోల్వాన్) ఉధృతి వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. పత్తి పంట సాగు చేయడంలో రైతులు ఒక అదునులో కాకుండా వివిధ రోజుల్లో పంట సాగు వల్ల పురుగు ఉధృతిని అరికట్టడం సాధ్యపడదు అన్నారు. ఈ పురుగు ఉధృతిని తొలి దశలో గుర్తించి పురుగుమందు పిచికారి చేయడం వల్లప్రయోజనం కనిపిస్తుంది అన్నారు. పంటలో లింగా కర్షక బుట్టలను ఏర్పాటు చేసుకొని సమగ్ర సస్య రక్షణలు పాటించాలన్నారు పొలంలో అక్క డక్కడ విషపు ఎర్రలను ఉంచడం వల్ల కూడా పురుగు ఉద్ధతిని తగ్గించుకోవచ్చు అన్నారు క్లోరి పైరిపాస్ లేదా క్వినాల్ పాస్ పురుగుమందును ఒక లీటర్ నీటికి 2ఎంఎల్ కలిపి పిచికారి చేయాలన్నారు ఎక్కువ పురుగు ఉధృతి ఉన్నట్లయితే కోర్రా జిన్ పురుగుమందును పిచికారి చేయవచ్చు అన్నారు అలాగే జొన్న మొక్కజొన్న పంటలో ఎక్కువగా కత్తెర పురుగు దాడి చేస్తుంది అన్నారు దీంతో పంట దిగుబడులు తగ్గిపోయి రైతులకు నష్టం కలుగుతుందన్నారు లార్విన్ పురుగుమందుతో తౌడు బెల్లం కలిపి విషపు ఎర్రలను తయారు చేసుకొని పంటలో ఉంచాలన్నారు తొలి దశలోనే కత్తెర పురుగును గుర్తించి అందుకు అనుగుణంగా పురుగుమందులు పిచికారి చేయాలన్నారు జిల్లా రిసోర్స్ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ డి.వి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం గులాబీ రంగు పురుగు కత్తెర పురుగు నివారణ కోసం ఈ అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇస్తున్నామన్నారు రైతుల దగ్గరికి వచ్చి శాస్త్రవేత్తల ద్వారా వారి సందేహాలను తీర్చడం జరుగుతుందన్నారు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక వ్యవసాయంపై రైతులు అలవాటు పడాలన్నారు పంటలను పురుగుల బెడద నుంచి కాపాడుకునే విధంగా రైతులను జాగృతి పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఏ డి ఏ ఎం. కృష్ణమూర్తి మండల వ్యవసాయ అధికారి ఎస్. శివరామకృష్ణారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు సుమలత, జయ కృష్ణారెడ్డి సుధాకర్ రైతులు పాల్గొన్నారు

## సుండుపల్లెలో మండల స్థాయి క్రీడా పోటీలు




సుండుపల్లె మేజర్ న్యూస్ మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం క్రీడాపోటీలు నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పరిదిలో మండల స్థాయిలో క్రీడాకారుల ఎంపికలో భాగంగా మండల స్థాయి పోటీలను సుండు పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించినట్లు ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న, ఫిజికల్ డైరెక్టర్లు రవీంద్ర రాజు, రాధారాణి లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈ ఓ రవీంద్ర నాయక్ ఈ క్రీడా పోటీలను ప్రారంభించి ప్రధానోపాధ్యాయులు జయాన్న తో కలిసి మాట్లాడుతూ పోటీలలో ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని సూచించారు. ఎస్ జి ఎఫ్ ఎంపికలలో భాగంగా వాలీబాల్,కబడ్డి,చేస్,యోగ, షెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను అండర్ 14,17బాలురు,బాలికల విభాగంలో నిర్వహించారు.ఈ పోటీలలో విజయం సాధించిన వారు నియోజకవర్గ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి మండలానికి గుర్తింపు తీసుకురావాలన్నారు.వాలీబాల్ అండర్ 14విభాగంలో రాయవరం ఉన్నత పాఠశాల, అండర్ 17 విభాగంలో మాడితాడు ఉర్దూ విద్యార్థులు విజయం సాధించారు. కబడ్డీ అండర్ 14,17 విభాగాలలో సుండు పల్లె బాలురు,బాలికలు విజయం సాధించారు. చేస్ పోటీలలో అండర్ 17 విభాగంలో సుండు పల్లె, అండర్ 14విభాగంలో తిమ్మ సముద్రం విద్యార్థులు విజేతలుగా నిలిచారు. యోగాలో అండర్ 14 లో సుండు పల్లె, అండర్ 17లో రాయవరం విద్యార్థులు విజయం సాధించారు. సెటిల్ పోటీలలో అండర్ 17 బాలురలో గుంతరాచపల్లె, బాలికల విభాగంలో సుండు పల్లె విద్యార్థులు విజేతల య్యారు. క్రీడాపోటీలలో సుండుపల్లె,రాయవరం, మడితాడు ఉర్దూ, తిమ్మ సముద్రం, జి రెడ్డి వారిపల్లె, గుంతరాచ పల్లె పాఠశాలల క్రీడాకారులు,వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర రాజు, రాదా రాణి,రమేష్, ఖలీం, కౌసర్ బాషా, భరత్, లక్ష్మి దేవి పాల్గొన్నారు.

## సిఓ నడింపల్లి గ్రామంలో వినాయక వేడుకలు




ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: చిన్నవరంపాడు నడింపల్లి గ్రామంలో వినాయక నిమర్జనం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని యువత భజన భక్తాదులతో భజన చేస్తూ డప్పు వాయిద్యాలు నడుమ బాణసంచాల పిలుస్తూ వినాయకుని సాగినంపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత ఉత్సాహ వంతంగా చేస్తున్న డ్యాన్సులు వీక్షకులను ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో శివా రెడ్డి గ్రామంలో గ్రామ పెద్దలు యువత మహి ళలు చిన్నారులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన నగదు స్వాధీనం



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజు రాజంపేట ఎస్‌డిపిఓ ఉత్తర్వుల మేరకు, రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, కోడూరు రూర ల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన పి. వెంకటేశ్వర్లు , ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. మహేష్ మరియు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందిమంగంపేట దగ్గర ఉన్న కంపచెట్లలో పేకాట ఆడుతున్నటువంటి 12 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1,66, 36 రూపాయలు నగదును స్వాధీనం చేసుకోవడమైనది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతున్నది.

## మధ్యాహ్నా భోజనం తనిఖీ చేసిన ఎంపిడిఓ



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబాపల్లి మండలంలోని గోపీదిన్నె జెడ్పి హై స్కూల్ నందు ఎంపిడిఓ సురేంద్రనాథ్, ఎంఈఓ త్యాగరాజు మధ్యాహ్నం భోజనం ను తనిఖీ చేశారు,గురువారం మధ్యాహ్నం భోజనం సమయంలో వారు అక్కడికి చెరు కొని విద్యార్థులను భోజనాల సదుపాయాల గూర్చి మెనూ ప్రకారం ఉందా లేదా అని రుచి సూచి తర్వాత విద్యార్థులను అడిగి తెలుసుకొని అనంతరం సంతృప్తిని వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు తాగు నీరు, మౌలిక సదుపాయాలు, విద్యా విధా నం పై హెడ్మాస్టర్ డి.చంద్ర శేఖర్‌ను అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు.

## అన్నమయ్య జిల్లా డీసీసీగా గాజుల భాస్కర్ నియామకం



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిల రెడ్డి అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గాజుల భాస్కర్ ను నియమినించడం పట్ల మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా గురువారం రెడ్డి సాహెబ్ మాట్లా డు తూ అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు నిగా గాజుల భాస్కర్‌కు ఎపిసిసి బాధ్యతా యుతమైన పదవిని ఎంతో నమ్మకంతో అప్పగించడం పట్ల శుభాకాంక్షలు తెలి పారు. కేంద్ర, రాష్ట్ర పార్టీల నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అయన కృషి చేస్తారని, ఇందులో తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని రెడ్డి సాహెబ్ స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా పని చేస్తానని పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులుతో కలసి మదనపల్లి నియోజకవర్గంలో పార్టీని కార్యకర్తలతోను,పార్టీ శ్రేణుల తోనూ సమన్వ యం చేసుకొని పార్టీ పునర్నిర్మాణంలో భాగస్వామలు అవుతామన్నారు.

## మాజీ సీఎం జగన్ అసత్య ప్రచారాలను తిప్పికొట్టండి

### - బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు



ములకలచెరువు,మేజర్ న్యూస్ : మాజీ సీఎం జగన్ ఫేక్ ప్రచారాలను తిప్పి కొట్టా లని బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తి కొండ త్యాగరాజు పిలుపు నిచ్చారు. గురువారం తంబళ్లపల్లె నియోజక వర్గం, ములకలచెరువు మండలం, కాలవపల్లి పంచాయతీలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ విపత్తుల సైతం ఎదుర్కొని విజయవాడ వరదల్లో బాధితులను ఆదుకొని ఆపద్బాంధవుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై జగన్ ఫేక్ ప్రచారాలు చేస్తూ ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలతో ఢీకొట్టించిన నిందితులకు బాసటగా నిలవడం సిగ్గుచేటన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ వర్గ విభేదాలు వీడి ఐక్యతతో పనిచేసి జగన్ విషప్రచారాలను అడ్డుకో వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మస్తాన్,మౌలా సాబ్, చాన్ బాషా, నాయకులు రవి నాయుడు, మహేష్, మధు, మౌలా, శామీర్, ఫక్రుద్దీన్, ఆదర్శ్, సలీం, ముబారక్, బావాజీ, కృష్ణమూర్తి, ఖాదర్ బాషా, బాబు, మదార్ వలి, శివారెడ్డి పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

### - 17 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీ.టెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జి.టెక్ జైన్ ఎక్స్ ఎడ్యుకేషన్ బెంగళూరు వారిచే క్యాంపస్ డ్రైవ్ (ప్రాంగణ నియామకాలు) నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న 17 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. వీరికి సంవత్సరానికి 3.5 లక్షల రూపాయలు వేతనం లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి వీరిని అభినందిస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తమ కళాశాలలో ప్రసిద్ధిగాంచిన సాఫ్ట్వేర్ కంపెనీలు క్యాంపస్ డ్రైవ్ లు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ మనోజ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొని విద్యార్థులనుఅభినందించారు.

# వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే జహా, తెదేపా నాయకులు

### - మూడు లారీలలో నిత్యావసరాలు,కూరగాయలు పంపిణి



మదనపల్లె,మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది.బుధవారం రాత్రి మదనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు ఎంతో శ్రమించి వరద బాధితులకు అండగా నిలచి ఆదుకోవడం కోసం నిత్యవసర సరుకులను, కూరగాయలు, వంట సరకులు, రగ్గులు పంపిణి చేయడానికి గాను రాత్రి మూడు లారీల్లో సరుకులు లోడ్ చేసి పంపడం జరి గింది.ఈ వాహనాలను ఎమ్మెల్యే జెండా ఊపి సాగనంపారు. విజయవాడ నందు బాధిత కుటుంబాలకు పంపిణీ చేయడానికి మదనపల్లి నుండి విజయవాడకి తరలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాలా సంభవించినప్పుడు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇందులో భాగంగానే మదనపల్లి తెలుగుదేశం పార్టీ కుటుంబం ముందుకొచ్చి వరద బాధితులకు అండగా నిలవ డానికి నిత్యావసర సరకులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇందుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డెప్ప రావు, మైనార్టీ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, ఎస్.ఎం.రఫీ, పచ్చిపాల రామకృష్ణ ఆచారీ,రాటకొండ గుర్రప్ప నాయుడు, నాగూర్ వలి,జేసీబీ మధుసూదన్ రెడ్డి, జేసీబీ వేణు, జీవి నాయుడు, దుబ్బిగాళ్ల భాస్కర్, పూలకుంట్ల హరి, నవీన్ చౌదరి, షంషీర్, నాగార్జున బాబు, బీదం గురునాథ్ యాదవ్, బాలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో ద్విచక్ర వాహనం ఢీ ఒకరి మృతి



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు తిరుపతి మార్గం నందు ఎంవిఐ కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన పీలేరులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పులిచెర్ల మండలం కల్లూరు చెందిన ఎస్ చాంద్ బాషా గత కొద్ది సంవత్సరాలుగా పీలేరులోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నాడు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వెనుక భాగమున ఉన్న వీధి నుండి చాంద్ బాషా తన ఆటోలో వస్తుండగా పీలేరు నుంచి తిరుపతికి ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళుతున్న అదే కాలనీకి చెందిన పవన్, చంద్ర రెడ్డి తన ద్విచక్ర వాహనంతో ఆటోను ఢీకొనడంతో చాన్ బాషా తీవ్ర గాయాలయ్యాయి. వెనువెంటనే స్థానికులు ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పీలే ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా హాస్పిటల్ తరలించారు చికిత్స పొందుతూ తిరుపతిలో చాంద్ బాషా మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పవన్, చంద్రారెడ్డి పీలేరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పీలేరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ దాతృత్వం

### - వరద బాధితులకు రూ.51 వేలు విరాళం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎన్.ఎస్.ఎస్ విభా గం నందు ఎన్.ఎస్.ఎస్ వాలం టరీస్ విజయవాడ వరద బాధితుల కోసం కళాశాలలోని విద్యార్థులతో కలిసి రూ.51 వేలు పోగు చేసి సీఎం సహాయనిధికి అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సియువరాజ్ తెలి పారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, అధ్యాపకులు తమ వంతు సహాయంగా వరద బాధితులకు ఈ నగదును అందించినట్లు ఆయన పేర్కొన్నారు. తల్లి దండ్రులిచ్చే నగదును దాచిపెట్టుకున్న విద్యార్థులు, విజయ వాడలో సంభవించిన వరదలకు తమవంతు ప్రజలను ఆదుకునేందుకు కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ వాలంటరీస్ ముందుకు వచ్చారని, ఈ మేరకు వారి ఆధ్వర్యంలో రూ.51 వేల నగదును ముఖ్యమంత్రి సహాయనిధికి పంపారనన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్రాజేష్, వాలంటరీస్ ఎన్.ఎస్.ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

# మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయం

### - ఎపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలంగాణ గౌరవ ప్రతిష్టకు స్ఫూర్తిగా మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన దీనిపై స్పందిస్తూ వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిని వీరనారి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.నిజాం నిరంకుశ పాలనలో భూదోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో ఆమె స్థానాన్ని పదిలంగా నిలిపిం దన్నారు. అలాంటి దీర మహిళను గౌరవిస్తూ, ఆమె ఆశయాలతో యువత ను చైతన్య పరిచేలా మహిళా కళాశాలకు ఆమె పేరుపెట్టడం పట్ల తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె స్ఫూర్తిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి చాకలి ఐలమ్మ పేరును ప్రభుత్వ రంగ సంస్థలకు పెట్టా లని రాష్ట్ర రజక సంఘాలు తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అణగారిన వర్గాల కోసం పోరాడిన ఐలమ్మ శక్తి సామర్థ్యాలను గుర్తించాలన్నారు. రజక జాతి అభ్యున్నటి కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్న రజక మహిళలకు గౌరవ స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి కార్మిక వర్గానికి తీరని లోటు

### - సిపిఐ మదనపల్లె నియోజవర్గం సమితి సంతాపం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మార్క్సిస్టు మేధావి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి నుండి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. సిపిఐ మదన పల్లి నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి మాట్లాడుతూ 1952 ఆగస్టు12 తేది జన్మించి తన విద్యాభ్యాసం హైదరా బాదులో పదవతరగతి వరకు చదివే క్రమంలో 1974లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో చేరి వామపక్ష భావజాలంతో పనిచేస్తూ తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఏచూరి, ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేశారన్నారు. 1985లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు, రాజ్యసభ సభ్యునిగా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ప్రజా బహ ల్యంలో, అటు చట్టసభలలో గొప్ప పోరా టాన్ని నడిపిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అని కొనియాడారు.సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పనిచేస్తూ గత కొద్ది రోజులుగా అనారో గ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు.కామ్రేడ్ ఏచూరి మరణం కార్మివర్గానికి తీరనిలోటన్నారు.

# రూ.3 లక్షలు పలికిన వినాయక లడ్డు పాట



చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండెం మండల పరిధి లోని కొత్తపల్లి పంచాయతీ శ్రీనివాస పురంలో నెలకొల్పబడిన వినాయక ప్రతి మ వద్ద లడ్డు వేలం పాటను గురువారం నిర్వహించారు. ఈ పాటలో వినాయక స్వామి లడ్డును మూడులక్షల రూపాయ లకు పాట పాడి ఓర్సు జయచంద్ర దక్కిం చుకున్నారు. ఓర్సు వెంకట స్వామి చిన్న కుమారుడు జయచంద్ర లండన్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తు న్నారు. మూడు లక్షల పాటపాడి వినాయక స్వామి లడ్డును దక్కిం చుకోవడంతో ఉత్సవ కమిటీ సభ్యు లు ఆయన కుటుంబాన్ని ఘనంగా సత్కరించారు. వినాయక స్వామి ఆశీస్సులు జయచంద్ర కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే అమర్నాథరెడ్డికి దళితులపై ఎందుకింత కక్ష



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా అంబేద్కర్ విగ్రహం వద్ద పులపుత్తూరు గ్రామ దళితులు గురు వారం నిరసన వ్యక్తం చేశారు. తమపై గణేష్ నిమజ్జనం సందర్భంగా వైసీపీకి చెందిన అగ్రవర్ణాల వారు దాడి చేసారని వారిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మాపై వైసీపీ వారిగా అబ ద్ధాలు ప్రచారం చేస్తున్నారని, తాను 2014 నుంచి టీడీపీకి పనిచేస్తున్నానని బాధితుడు కుంభ గిరి వెంకట సుబ్బయ్య పార్టీ క్రియాశీలక సభ్యత కార్డు చూపి నాడు. పోలీసులు తనకు న్యాయం చేయ లేదని వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమ ర్నాథరెడ్డి తమ కేసు తీసుకోకుండా చేశా రని ఆరోపించారు. దళితులంటే అమర నాథ్ రెడ్డికి ఎందుకు ఇంత చిన్న చూప న్నారు. తమకు ప్రస్తుత రాష్ట్ర ప్రభు త్వం న్యాయం చేయాలని ఆదుకోవాలని కోరా రు. బాధితుడు దళితులతో కలిసి అంబే ద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేశారు.

# 5 మంది గంజాయి విక్రయదారులు అరెస్ట్

## 5 కిలోల గంజాయి స్వాధీనం

బద్వేలు, మేజర్‌న్యూస్ : ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రాబడిన సమాచారం మేరకు మైదుకూరు సబ్ డివిజనల్ ఆఫీసర్ జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం కడప జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బంది, బద్వేల్ అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమార్ సిబ్బంది దాడులు చేయగా బద్వేల్ టౌన్ లోని చెన్నంపల్లె ఎస్టి కాలనీ కాశి నాయన గుడి ముందర అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న బి కోడూరు మండలానికి చెందిన ఓరు గంటి నరసింహులు, అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం వంతె వాండ్ల పల్లె గ్రామానికి చెందిన గమ్మెళ్ళ కామేశ్వరరావు, మూర్ల చంటిబాబు, బద్వేల్ టౌన్ కు చెందిన తిరుపతి, పొదిలి రాంబాబులను అదుపులోకి తీసుకొనిఅరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఐదు కేజీల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపించామని పోలీసులు పత్రిక ప్రకటనలో తెలిపారు.



# వీర రాజకీయ జీవితానికి తెర పడింది



జమ్మలమడుగు రూరల్ మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్, మాజీ డివైఎఫ్‌వై జాతీయ నాయకులు సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా భారతదేశంలోని లౌకిక ప్రజాస్వామ్య పురోగమనాలకు కూడా తీరని లోటు. డి వై ఎఫ్ వై జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ ఒక పత్రికా ప్రకటనలో సంతాపం తెలియజేశారు. శివ కుమార్ మాట్లాడుతూ ఏచూరి మన తెలుగువాడని విద్యార్థి, యువజన ఉద్యమంలో పాల్గొని జాతీయ స్థాయి కార్యదర్శిగా ఎదిగాడని అన్నారు.ఆయన పోరాటాలు స్ఫూర్తి దాయకం అన్నారు. ఎమర్జెన్సీ భయాందోళనలను నిర్భయంగా ఎదుర్కొన్న విప్లవ విద్యార్థి నుంచి దేశ మంతటా గౌరవించే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడి వరకు కామ్రేడ్ ఏచూరి జీవితం భారత రాజకీయాల్లో ప్రకాశవంతమైన అధ్యాయాలలో ఒకటి. కామ్రేడ్ ఆర్గనైజర్, సోషలిస్ట్, పొలిటీషియన్. తనకు అప్పగించిన బహుముఖ బాధ్యతలన్నింటినీ అద్భుతంగా నిర్వహించారు. రైతులు, ప్రాథమిక ప్రజల విముక్తి కోసం తన రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన ఆయన సంఘ్ పరివార్, మతతత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరులో సవాళ్ళను దీటుగా ఎదుర్కొన్నాడు. అనేక దశలలో, అతను జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ ఎత్తుగడలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు.కడప ఉక్కు కోసం జాతీయ స్థాయిలో సైతం ఉద్యమాన్ని డిల్లి వేదికగా నిర్వహించాడు అని కడప కు వచ్చి కడప ఉక్కు ఉద్యమంలో పల్గొన్నడని,యన్ ఆర్ సి ఉద్యమంలో కూడా కడప లు పల్గొన్నడని ఆయన స్మృతులు పంచుకున్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి సీపీఎంకు ఎప్పటికీ పూడ్చలేని లోటు. వ్యక్తిగతంగా ఇది చాలా బాధాకరమైన సందర్భం.జోహార్ కామ్రేడ్ సీతారాం ఏచూరి.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలంలోని చెన్నమరాజుపల్లి గ్రామంలో ప్రకృతి వ్యసాయం చేసే రైతులు కు మరియు మండల సమాఖ్య లోని ఈ. సి. సభ్యులకు కషాయలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రకృతి వ్యవసాయ పొలాలను పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్ర వేత్తలు సాయి మల్లేశ్వరి మరియు ప్రకృతి వ్యవసాయం జిల్లా అడిసనల్ ప్రాజెక్టు మేనేజర్ వసంత కుమారి హాజరు కావడం జరిగింది.కషాయ్యలపై శిక్షణ లో భాగంగా ఘన,ద్రవ, బీజామృతం, విత్తన గులికలు డెమో చేసి రైతులు కు అవగాహనా కల్పించడం జరిగింది. అన్ని రకాల పంటలలో వచ్చే పురుగు తెగుళ్ల నివారణకు కషాయలను ఎలా తయారు చేసుకోవాలో డెమో చేసి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో సందీప్ కుమార్ ఎన్ఎఫ్ఎఫ్ ఎస్. వెంకటేశ్వర్లు ఎపిఎం సిసి, ఎపిసిఎన్ఎఫ్‌లె సిబ్బంది వై.ఆర్ యఫ్ స్టూడెంట్ హాజరు కావడం జరిగింది.

# వాహనాలు తనిఖీ చేసిన వేముల ఎస్. ఐ



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక కడప పులివెందుల ప్రధాన రహదారి గొంధిపల్లి క్రాస్ వద్ద గురువారం వేముల మండలం ఏస్. ఐ ప్రవీణ్ కుమార్ వాహనాల తనిఖీ కార్యక్రమంను తన సిబ్బందితో కలిసి చేపట్టారు.ముందుగా వాహనాలను తనిఖీ చేసి, వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలను, కార్లను ఆపి తనిఖీలు చేపట్టారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లి తండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు.సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి ఈ చలానా విధించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది నూర్, రఘునాథ్, ప్రసాద్ రెడ్డి,ఉన్నారు.

# డీఐజీ కోయ ప్రవీణ్‌ను కలిసిన రితీష్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వెం గల్ రెడ్డి డీఐజీని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డిఐజిని ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్, రూరల్ సిఐ నాగభూషణం యాదవ్, ఎస్సైలు శ్రీకాంత్, రవికు మార్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

# ఆర్జియూకేటీ రిజిస్ట్రార్‌గా అమరేంద్ర

## ఘనంగా సన్మానించిన సిఐటియు జిల్లా సభ్యుడు రామసుబ్బారెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ క్యాంపస్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్రను ఆర్జియూకేటీ రిజిస్ట్రార్ గా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయకుమార్ నియమించారు. ఈయన 2016లో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా చేరి 2021వ సంవత్సరంలో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ క్యాంపస్ లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, పరిపాలనాధికారి, డైరెక్టర్ గా కూడా పని చేశారు. అదేవిధంగా %ఖ+%-2024 అడ్మిషన్ల కన్వీనర్ గా కూడా వ్యవహరించారు. ప్రఖ్యాత కంపెనీలైన ఎల్ అండ్ టి, జీఎమ్ఆర్, హెబిఎస్ లలో రోడ్ డిజైన్ ఎక్స్పర్ట్ గా వ్యవహరించారు. ఆయనను రిజిస్టార్ గా నియమించడం పట్ల నాలుగు క్యాంపస్ల అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

**ఘన సన్మానం..**

సిఐటియు జిల్లా సభ్యుడు పాములూరు రామసుబ్బారెడ్డి రిజిస్ట్రర్ అమరేంద్ర కుమార్ సంద్రను ఘనంగా సన్మానించారు. అలాగే రామసుబ్బారెడ్డితో పాటు సహోద్యోగులు శాలువతో సత్కరించారు. అమరేంద్ర లాంటి మంచి వ్యక్తికి రిజిస్ట్రార్ పదవి రావడం హర్షణీయమన్నారు. అనంతరం అభినందనలు తెలియజేశారు.

# వినాయకుడిని దర్శించుకున్న రితీష్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా బద్వేల్ లోని సిద్ధవటం రోడ్డు మార్కెట్ యార్డ్ దగ్గర ఉన్న రామాలయం గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ పూజలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, క్లాస్ 1 రైల్వే కాంట్రాక్టర్ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి , ఆరవ శ్రీనివాసులు రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ లు గురువారం పాల్గొని దర్శించుకున్నారు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు దేవుని ప్రార్థించారు వారికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు, గణేష్ కమిటీ నిర్వాహకులు వారికి పూల మాలలువేసి శాలువా తో సన్మానించారు వారికి భారీ ఎత్తున బాణసంచాను పేల్చి బ్యాండు డప్పులతో గణేష్ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సీనియర్ విభాగపు బండలాగుడు పోటీలను గణేష్ కమిటీ నిర్వాహకులు నిర్వహించగా ఈ పోటీలను రితీష్ రెడ్డి మంచూరి సూర్యనారాయణ రెడ్డిలు ప్రారంభించారు ఈ బండలాగుడు పోటీలలో మొదటి బహుమతిని మంచూరి సూర్యనారాయణ రెడ్డి 70,116/- రూపాయలను మొదటివిజేత ఎడ్ల నిర్వాహకులకు ఆయన అందజేశారు రెండవ బహుమతిని ఆరవ శ్రీనివాసులు రెడ్డి రైల్వే కాంట్రాక్టర్ 50116/-రూపాయలను రెండవ విజేత ఎడ్ల యజమానులకు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, అమర్నాథ్ రెడ్డి మల్లికార్జున రెడ్డి, సురా గంగిరెడ్డి ,గోపాల్ రెడ్డి ,రాజారెడ్డి ,భాస్కర్ రెడ్డి, రామసుబ్బయ్య, రామకృష్ణ, శీను, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు

# బదిలీ అవుతున్న పోలీసులకు సన్మానాలు



ముద్దనూరు,మేజర్‌న్యూస్: ముద్దనూరులో పోలీసులుగా బాధ్యతలు నిర్వహించి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బదిలీ నిమిత్తం రిలీవ్ అయి వెళుతున్న ఏఎస్ఐ నాగేశ్వరరెడ్డి, ఏఎస్ఐ ఆంజనేయులు, అలాగే ఐదు మంది హెడ్ కానిస్టేబుళ్లు ఓబులేసు, త్రివేది, ఎస్ఎం భాష, అబ్దుల్ రహీం, నాగశేషారెడ్డి లను ముద్దనూరు సిఐ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్ లు ఘనంగా సన్మానించారు.

## నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత , శ్రీరామచంద్ర స్వామి నూతన విగ్రహ ప్రతిష్టకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు, గ్రామస్తులు వైఎస్ఆర్సిపి నాయకులకు శాలవాలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపీపీ సి భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి , వైస్ సర్పంచులు రుద్రవరం ప్రసాద్, రవి చంద్రారెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, సుబ్రహ్మణ్యం గ్రామస్తులు శివయ్య, బాలుడు, గంగయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి సేవాభావం కలిగి ఉండాలి

### ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.మధుసూదన




వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి చదివుతో పాటు విధ్యార్థి దశ నుంచే సేవగుణం, భావం కలిగి ఉండాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ మధుసూదన సూచించారు. గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సేవా సమితి విద్యా వాలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కార మార్గాన్ని కనిపెట్టి ఎలా పూర్తి చేయాలో విద్యా వాలంటీర్లకు వివరించారు. అలాగే జాతీయ సేవా సమితి యొక్క ముఖ్య ఉద్దేశం, వీటి పని విధానాన్ని క్లుప్తంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విశ్వనాథరెడ్డి, ఆశ్వని, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు




వేంపల్లె మేజర్ న్యూస్: మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన వల్ల కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వినియోగించి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. అలాగే విధ్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ర్యాలీ చెపట్టి స్థానిక ప్రధాన కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ నాయకులు సుబ్బయ్య, శంకర్, విజయ్, నరేష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ నాగలక్ష్మిదేవి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రామ సుబ్బయ్య మృతి కళారంగానికి తీరని లోటు

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి




కడప కల్చరల్, మేజర్‌న్యూస్: వందలాది నాటకాలకు సంగీత సహకారం అందిస్తూ మన జిల్లాలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో నాటకాలను ప్రదర్శిస్తూ కళే ప్రాణంగా జీవించిన జి రామసుబ్బయ్య గత నెల 27వ తేదీన కడపలో గుండెపోటుతో మరణించడం జిల్లా రంగస్థల కళాకారులకు తీరని లోటని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో గురువారం ఉదయం రంగస్థల కళాకారులందరూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బాధాతప్త హృదయాలతో, కన్నీటి పర్యంతమై ఘనంగా నివాళులు అర్పించారు.నవోదయ సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు దాసరి సుధాకర్ మాట్లాడుతూ ఒక నాటకాన్ని ఎలా ప్రదర్శించాలో అందులో ఎలాంటి మెలుకులు పాటిస్తే నాటకం విజయవంతమౌ తుందనే రహస్యం ఆయనకు బాగా తెలుసు అన్నారు.వీర దాసరి ప్రకాష్ ఆయన సహకారంతో వందలాది నాటకాలను ప్రదర్శించానని అలాంటి గురువు నాకు ఇక లభించరనే ఆవేదన వ్యక్తం చేశారు. దేవరశెట్టి గంగయ్య ఆయన ఒక నాటకానికి సంగీత సహకారం అందిస్తానని మాట ఇస్తే నాటక ప్రదర్శన వరకు అదే మాట మీద ఉంటారన్నారు. కల్లూరు బాల ఎల్లారెడ్డి నేను కృష్ణ పాత్రను ఆయన దగ్గరే నేర్చుకున్నానన్నా రు.పట్నంసుబ్బరాయుడుమాట్లాడుతూ విశ్వామిత్రుడు అంటేనే తెలియని నాకు ఆ పాత్ర ఇచ్చి నాతో నటింపజేసి నాకు కీర్తి తెచ్చారన్నారు. విశ్రాంత ఎమ్మార్వో వెంకటసుబ్బయ్య ప్రసంగిస్తూ రామసుబ్బయ్య ఎంతోమంది యువ కళాకారులను, స్త్రీ కళాకారుణి లను నాటక రంగానికి పరిచయం చేశారన్నారు. రాజీవ్ కల్చరల్ క్లబ్ కార్యదర్శి బాల ఓబయ్య మాట్లాడుతూ ఆయన సంగీతంతో పాటు మంచి పాటలు, పద్యాలు రాస్తారని, మా సంస్థ కు ఎంతో సేవ చేశారని అన్నా రుకార్యక్రమంలో తపలిస్టు గంగయ్య, జేమ్స్ బాబు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్స్ సేల్స్ మాన్లను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఎస్పీఎఫ్ స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షుడు పైడేపల్లి కిషోర్



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ మద్యం దుకాణాలలో ప్రస్తుతం పని చేస్తున్న సూపర్వైజర్స్ సేల్స్ మేళను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుందని ఎస్పీఎఫ్ స్టూడెంట్ ప్రొడక్షన్ ఫోర్స్ పైడేపల్లి కిషోర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రికాముఖంగా మాట్లాడుతూ ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ అక్టోబర్ ఒకటి రెండో తారీఖున టెండర్ల ద్వారా మద్యం షాపులు నిర్వహిస్తున్నారనే విషయం తెలిసినదే అయితే ప్రభుత్వ మద్యం దుకాణంలో పని చేస్తున్నటువంటి సూపర్వైజర్స్ సేల్స్ మ్యానులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి పైన ప్రేమ అనురాగం కరుణ ఆప్యాయత కల్పించి వారికి సమచితమైనటువంటి అర్హతను కల్పించే విధంగా కృషి చేయాలని వారి భార్యాబిడ్డలను వీధిపాలు కాకుండా చూడాలని వారికి పరిశ్రమల నందు ఉద్యోగ ఉపాధిని కల్పించాలని పైడిపల్లి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.

## బిజెపి చేనేత అధ్యక్షుడిగా కాటా సీతారామయ్య



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజక వర్గ బిజెపి చేనేత అధ్యక్షులుగా వేపరాల గ్రామానికి చెందిన కాటా సీతారామయ్యను ఎంపిక చేస్తూ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్ర బిజెపి మహిళా ప్రధాన కార్యదర్శి,ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది సి.వి.జయలక్ష్మి ప్రకటించారు. గురువారం బిజెపి సభ్యత్వ నమోదు సందర్భంగా ఆమె సీతారామయ్యకు జమ్మలమడుగు నియోజకవర్గం చేనేత అధ్యక్షులుగా బిజెపి అధిష్టానం పంపిన ధృవీకరణ పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైలవరం మండల అధ్యక్షులు నగళ్లపాటి శ్రీనివాసులు,జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు,బిజెపి సీనియర్ నాయకులు ఉసువాండ్ల పాములేటి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ మెడికల్ అధికారులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం విలేజ్ హెల్త్ సెంటర్ ను జిల్లా టాస్క్ ఫోర్స్ మెడికల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు తనిఖీలో భాగంగా మాత శిశు సంరక్షణ కు సంబందించి గర్భిణీ స్త్రీలకు అన్నిరకముల సేవలు, చిన్ని పిల్లలకు టీకాలు కు సంబందించిన సేవలపై విచారించారు. అలాగే స్కూల్ పిల్లలు కు ఆరోగ్య సేవలు పై విచారణ చేశారు.ఈ కార్యక్రమం నకు డి ఎంపిఓ శశిభూషణరెడ్డి, జిల్లా స్టాటిస్టికల్ అధికారి రమేశరెడ్డి, నారాయణ, హరి, రాజ శేఖర్, శాంతికల డాక్టర్లు మేరీ ఎల్సా, కరిష్మా, ఆరోగ్య విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు, రఘురామ్, సిహెచ్ఓ నిర్మల, సరస్వతి నాగమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశలు హాజరయ్యారు.

## భాగవతులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి



సింహాద్రిపురం మేజర్‌న్యూస్: రాయలసీమ ప్రాంతంలో ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధిస్తున్న భాగవతులను గుర్తించి వారికి సామాజిక భద్రతా పథకం కింద పింఛన్ అందజేయాలని రాయలసీమ భక్త సమాజం మీడియా సమన్వయకర్త బాలకృష్ణారెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ పరిధిలో మొత్తం 20 భక్త సమాజములు ఉన్నాయన్నారు. ఇందులో 5000 మంది భాగవతులు ఆధ్యాత్మిక ప్రవచనాలను వల్లిస్తున్నారన్నారు. రామాయణం భాగవతం పఠనం చేయడం వీరి నిత్యకృత్యం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని, వారిని భక్తి మార్గంలో చైతన్యం నింపేందుకు కృషి చేస్తుంటారని తెలిపారు. నేటి నాగరిక సమాజంలో హిందూ సంస్కృతి సంప్రదాయాలు సన్నగిల్లకుండా భాగవతం రామాయణం పఠనం ద్వారా అందరిని చైతన్య పరచడం భాగవతుల ప్రధాన లక్ష్యం అన్నారు. సమాజ హితం కోసం కృషి చేస్తున్న భాగవతులకు కళాకారుల కింద పింఛన్ అందజేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంఘాలు, మేధావులు, సామాజిక విశ్లేషకులు చొరవ చూపాలని ఆయన కోరారు. అలాగే ప్రభుత్వం కూడా స్పందించాలని బాలకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఏఐఎస్ఎఫ్ ద్వితీయ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేటలో సెప్టెంబర్ 27 నుండి 29 వరకు జరగబోయేద్వితీయ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు శివరామకృష్ణదేవరా, ఏఐ ఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధ్యక్షుడు మాధవ్ కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి ఏఐఎస్ఎఫ్‌కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను చీల్చి చెండాడుతూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ సమస్యల సాధన కోసం విశేషంగా కృషిచేసిన ఘనత ఏఐఎస్ఎఫ్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర, కేంద్ర బడ్జెట్‌లలో విద్యకు ఎక్కువ నిధులు కేటాయించి, విద్య సామాన్యులకు అందు బాటులో ఉండాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాలకు పలుమార్లు కనువిప్పు కలిగించిందని తెలియజేయడం జరిగింది వారు అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.బాల సుబ్రమణ్యం, అనిల్, గణేష్, శ్రావణ్, జగదీష్, నరసింహులు పాల్గొన్నారు.

# గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన యువకులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: చిన్నరెడ్డి గోవర్ధ, సాయి కుమార్ ఆధ్వర్యంలో ఓబుల వారిపల్లె మండల బిజెపి కార్యాలయంకి వచ్చి భారతీయ జనతా పార్టీలో గాదెల అరుంధతివాడ ప్రజలు బిజెపి సభ్యత్వం చేసుకున్న తర్వాత వారి అందరికీ బిజెపి ఓబులవారిపల్లి మండల అధ్యక్షుడు చిన్న రెడ్డి రాజగోపాల్ రెడ్డి తన యుడు బిజెపి యువ నాయకులు గోవర్ధన్ రెడ్డి వారికి కండువాలు కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువకులకు మంచి భవిష్యత్తు ఇచ్చే పార్టీ భారతీయ జనతా పార్టీ అని గోవర్ధన్‌రెడ్డి తెలియ జేశారు భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ ఓబుల వారిపల్లి మండలంలో కూడా బలమైన పార్టీగా అవతరించబోతుందని గోవర్ధన్ రెడ్డి విశ్వాస వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లెం ఇంద్రారెడ్డి, మాధవరెడ్డి, సేద్యం వెంకటయ్య, సలవ అంజి పాల్గొన్నారు.

# నేడు పి. కొత్తపల్లిలో కార్యసిద్ధి వినాయకుని కళ్యాణోత్సవం

పెనగలూరు, మేజర్ న్యూస్‌బీ నేడు పెనగలూరు మండలం పి. కొత్తపల్లిలో శ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి కళ్యాణ మహోత్సవం తల మంచి గిరీష్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి 7 గంటలకు శ్రీ కార్యసిద్ధ వినాయక స్వామి కళ్యాణానికి విచ్చేసే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యసిద్ధి వినాయకుని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.

# స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించండి : కలెక్టర్



రాయచోటి ,మేజర్ న్యూస్ ఈనెల 17 నుంచి జిల్లా వ్యాప్తంగా "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి స్వచ్ఛతాహి సేవ అంశంలో భాగంగా... రాష్ట్రంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టనున్న "2024 స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలకు సంబంధించి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పంచాయతీలు, గ్రామాలు, పట్టణాలలో విస్తృతంగా అమలు చేసి పారిశుధ్యం నిర్వహణను మెరుగుపరచాలన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు "2024 స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలలో భాగంగా... స్వచ్ఛతాహి భాగ్యదారి, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి మిత్ర సురక్ష సివిర్స్ అంశాలలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. అక్టోబర్ 2ను మహాత్మునికి నివాళిగా స్వచ్ఛభారత్ దివస్ గా పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఈ నెల 13 నుంచి 17 వరకు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, ఇందుకు రోజువారి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. సూచించారు. జిల్లావ్యాప్తంగా పరిశుభ్రత లక్ష్య యూనిట్లు (క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్స్)ను గుర్తించాలని సూచించారు. పంచాయితీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ పక్కగా చేయాలి. ఈ కార్యక్రమాలలో ప్రజలను కూడా విరివిగా భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ పచ్చదనం పెంపులో భాగంగా కార్తీక వనమహోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణ అంశంలో సాంస్కృతిక పండుగలు నిర్వహించాలన్నారు. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణను తప్పనిసరిగా చేయాలని, ఇందుకు ప్రజల్లో కూడా అవగాహన కలిగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్ డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యం, ఐసిడిఎస్, మున్సిపల్, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయి క్రీడాకారులు ఎదగాలి





పుల్లంపేట, మేజర్ న్యూస్ గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయి క్రీడా కారులుగా ఎదిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. గురువారం పుల్లంపేట మండలం కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ఎంపికలకు మొత్తం మండలంలోని ఎనిమిది స్కూల్స్ నుంచి క్రీడాకారులు హాజరవ్వడం జరిగినది. మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజు, నాగ తిరుమల్ రావు ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ఐ క్రీడలు ప్రారంభించడం జరిగి నది. దీనికిగాను కొత్తపేట హైస్కూల్ వేదిక కాగా అక్కడి ప్రధానోపా ధ్యాయులు మల్లికార్జున మండల కోఆర్డినేటర్ బాల శేఖర్ ఆధ్వర్యంలో మొత్తం 7 క్రీడాంశాలలో చెస్, బ్యాడ్మింటన్ , కబడ్డీ ఖోఖో వాలీబాల్ ఐదు 5 క్రీడాంశాలను పూర్తి చేశారు. కార్యక్రమము సజావుగా జరిగినందుకు గాను మండల విద్యాశాఖ అధికారులకు మండల పిడి పిఈటి లందరికి కొత్తపేట హైస్కూల్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రతిభ కనబరచాలి

## అట్టహాసంగా ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు





చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిట్వేలి లో మండల స్థాయి క్రీడా పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తమ రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించాడు ముఖ్య అతిథులుగా ఎంఈవోలు ఈశ్వరయ్య కోదండ నాయుడు హాజరయ్యారు వారు మాట్లాడుతూ ప్రపంచంలో క్రీడారంగంలో భారతదేశం యొక్క ప్రతిభను అభివృద్ధి చేయాలి అంటే కచ్చితంగా విద్యార్థి దశలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ప్రావీణ్యం పొందాలి అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు కూడా ప్రత్యేకంగా విద్యార్థి దశలో వారికి కఠినమైన శిక్షణను అలవాటు చేయాలి విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలి ఒలింపిక్స్లో భారత ప్రతిభ స్థానాన్ని మనం అర్థం చేసుకోవచ్చు అందువలన మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు తర్వాత ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ క్రీడలలో రాణిస్తే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని కచ్చితంగా విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ శివశంకర్ రాజు ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్ విశ్వనాథం దుర్గరాజు వెంకట సుహాసిని ప్రమీల రుక్సానా చిట్టిబాబు నరసింహ వల్లిచిన్నబాబు ప్రేమ సాగర్ పాల్గొన్నారు

# వీర రాజకీయ జీవితానికి తెర



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా భారతదేశంలోని లౌకిక ప్రజాస్వామ్య పురోగమనాలకు కూడా తీరని లోటు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కామనురు శ్రీనివాసులు రెడ్డి పత్రికా ప్రకటనలో సంతాపం తెలియజేశారు వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ భయాందోళనలను నిర్భయంగా ఎదుర్కొన్న విప్లవ విద్యార్థి నుంచి దేశమంతటా గౌరవించే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడి వరకు కామ్రేడ్ ఏచూరి జీవితం భారత రాజకీయాల్లో ప్రకాశ వంత మైన అధ్యాయాలలో ఒకటి. కామ్రేడ్ ఆర్గనైజర్, సోష లిస్ట్, పొలిటీషియన్. తనకు అప్పగించిన బహుముఖ బాధ్యతలన్నిం టినీ అద్భుతంగా నిర్వహించారు. రైతులు, ప్రాథమిక ప్రజల విముక్తి కోసం తన రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన ఆయన సంఘ్ పరివార్, మతతత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరులో సవాళ్ళను దీటు గా ఎదుర్కొన్నాడు. అనేక దశలలో, అతను జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ ఎత్తుగడలను రూపొందిం చడంలో కీలక పాత్ర పోషించాడు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి సీపీఎంకు ఎప్పటికీ పూడ్చలేని లోటు. వ్యక్తిగతంగా ఇది చాలా బాధాకరమైన సందర్భం అని ఆయన తెలియజేశారు.

# సామాజిక తనిఖీల్లో లోపాలు అనేకం



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని ఉపాధి హామీ సిబ్బంది రెండవ రోజు ఉత్కంఠ భరితంగా కొనసాగించిన సామాజిక తనిఖీల్లో రోజు రోజుకు అవినీతి లీలలు మెండుగా పెల్లిబికి పోయాయని పాల్గొన్న స్థానికులు, రైతులు, బాధితులువెలుబుచ్చార్ను. బుధవారం జరి గిన సామాజిక తనిఖీలో కుక్కల దొడ్డి, శెట్టి గుంట ఉప్పరపల్లి ఉపాధి పని ఒకటి, నగదు మరొకటి అన్న చందంగా కొలమా నికులు టెక్నికల్ అసిస్టెంట్ ఉపాధి హామీ సిబ్బంది పలు రకాలుగా అవినీతి లీలలు ప్రదర్శన పట్ల పలు రకాల విమర్శలు ఏపిడి రవి కుమార్ దృష్టికి రావడంతో ఆయన ఒకింత సహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో రైల్వేకోడూరు మండలంలో ప్రతి ఒక్క పంచాయతీలో అవినీతికి అడ్డాగా మారిందని స్థానికులు తెలిపారు. దీనికి సంబంధించిన అధికారులు రికవరీ చేసే పరిస్థితులు మెండుగా ఉన్నదని సమాచారం వెల్లడయింది. వారి దగ్గర నుండి రికవరీ చేయిస్తారా రాజీ పడతారా అనే కోణంలో ఒకింత అనుమానంగా ఉన్నదని రైతులు ఆవేదన చెందుతున్నారు. అనంతరాజుపేట పంచాయతీలో భార్యకు ఒకజాబు కార్డు నెంబరు 070222, భర్తకు జాబ్ కార్డు నెంబరు 070093 వేర్వేరుగా ఉండడంతో ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, ఏపీవో ఉమా మహేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, బాధితులుపాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్.పి హర్షవర్ధన్ రాజు తనిఖీ చేశారు. శిక్షణా కేంద్రంలో పోలీస్ సిబ్బందికి ఎలాంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో, సిబ్బందికి శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీ వివరాలు డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపాల్ కార్యాల యం, పెరేడ్ గ్రౌండ్, జిమ్, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్.పి .హర్షవర్ధన్ రాజు సూచించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన విధంగా శిక్షణ కార్యక్రమాలు, భోజన, వసతి ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూ చించారు. కార్యక్రమంలో డి.టి.సి సి.ఐ వినయ్ కుమార్ రెడ్డి, ఎస్.ఐ మరియన్న, సిబ్బంది ఉన్నారు.

# వరద బాధితులకు రూ. 3 లక్షల విరాళం

## సీఎంకు చెక్కు అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్



రాయచోటి, మేజర్‌న్యూస్ : విజయవాడలో ఆకస్మిక వరదల వల్ల సంభవించిన నష్టం పూడ్చలేనిదని, ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్య బాధిత ప్రజలను ఆదుకోని వారి పునరావాసం కోసం బాసటగా నిలిచారు. వరద బాధితులకు నేనున్నా అంటూ ముఖ్యమంత్రి సహాయ నిధికి మూడు లక్షల రూపాయలను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు చెక్కును రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్ హుస్సేన్ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్తాక్ హుస్సేన్ ను అభినందించారు.

# లడ్డు వేలంపాటలో రూ. 29 వేలకి సొంతం చేసుకున్న హార్డ్‌వేర్ ఇంజనీర్ చలపాటి అనీష్



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ టౌన్ లోని అమ్మవారి శాల వీధిలో శ్రీ కోదండరామ దేవస్థానం నందు .కోదండరామ యూత్ ఆధ్వ ర్యంలో ఐదు రోజులు వినాయక చవితి ఉత్స వాల్లో భాగంగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. చాలా భాగంగారోజు దేవునికి భక్తిశ్రద్ధలతో పురోహితులువేదమంత్రాలు సాక్షిగా గణనాదునీకి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఐదవ రోజు నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా వినాయకుని వద్ద పూజలు అందుకున్న లడ్డూను వేలంపాటలో స్థానిక అమ్మవారి శాల వీధికి చెం దిన ఇంజనీర్ చలపాటి అనీష్ సొంతం చేసుకున్నారు .అనంతరం యూత్ ఆధ్వర్యంలో పూల మాల శాలువా తోసత్కరించి అభినందనలు తెలిపారు. వెండి విగ్రహం వేలంపాటలో 7000 రూపాయలకు మేడా సునీలు బొమ్మని దక్కించు కున్నారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ బాణాసంచ కాలుస్తూ పురవీధుల గుండా

# మూడు నెలలైనా కోడూరుకు రాని తహశీల్దార్

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలానికి తాసిల్దార్ ఎవరు రాక పోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికీ నూతన ప్రభుత్వం బాధ్యత లు చేపట్టి మూడు నెలలు అయినా కోడూరు తాసిల్దారుగా ఎవరు రావడం లేదంటే ఇక్కడున్న పరిస్థితుల్లో ఎలా ఉంటాయో అని జిల్లా వ్యాప్తంగా చర్చి జరుగుతుందని సంబంధిత అధికారులే చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు ప్రాంతంలో తాసిల్దార్ అత్యంత ముఖ్యమైన కీలకపాత్ర వహిస్తారని అయితే ఇంతవరకు రైల్వే కోడూరు ప్రాంతానికి ఎవరు రాకపోవడం ఆశ్చర్యం వేస్తుంది. ఇటీవల ఎన్నికల సమయంలో సంబంధిత సిబ్బందికి ఎన్నికల విధులు నిర్వహించిన వారికి నిధులు ఇవ్వకపోవడం ఇది ఒక పెద్ద కారణంగా చెప్పుకోవచ్చు, కూటమి ప్రభుత్వం వచ్చిన సందర్భంలో రైల్వే కోడూరు ప్రాంతానికి ముగ్గురు నాయకులు ఉండడం వచ్చిన తాసిల్దార్ ఎవరి మాట వినలో అర్థం కాని స్థితిలో అధికారులు పలు రకాలుగా చర్చించు కుంటూ ఇబ్బందులు మాకేలా అని ఈ రకంగా రైల్వే కోడూరు ప్రాంతానికి రాకపోవడం లేదని కూడా ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చని స్థానికంగా చర్చించుకుంటున్నారు.

# పిల్లలకు పౌష్టికాహారముపై అవగాహన



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లోని స్థానిక గొందిపల్లి పంచాయతీ పరిధిలోని రంగోరిపల్లిలో ఉన్న అంగన్వాడి కేంద్రం నందు గురువారం ఉదయం పో షకాహార మాసోత్సవం రెండో వారం కార్యక్రమంను ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా అంగ న్వాడి కేంద్రం నందు తక్కువ బరువు ఎత్తు ఉండే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చూసించరు, ఏఎన్ఎం ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయిం చడం జరిగినది,పిల్లలకు పౌష్టిక ఆహారము, గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా కుండా ఐరన్ సిరప్ వాడాలని తెలపడం జరిగినది. కార్యక్రమము నందు అనీమియా గురించి తల్లులకు కిశోర బాలికలకుఅవగాహన కల్పించడం జరిగినది.

# ఆరోగ్యమే మహాభాగ్యం..

## ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా ప్రత్యేకం



కడప ఐటిఐ సర్కిల్, మేజర్ న్యూస్: ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు మన పెద్దలు..ప్రథమ చికిత్స పై అవగాహనప్రజలకు కల్పించేందుకు ప్రతి ఏటా సెప్టెంబర్ 12వ తేదీన పంచ ప్రథమ దినోత్సవం జరుపుకుంటూ వస్తున్నారు. ప్రథమ చికిత్స వివరాలు ఇలా ఉన్నాయి పథమ చికిత్స అనగా జబ్బు వచ్చినప్పుడుగాని, ప్రమాదము సంభవించినప్పుడు గాని తాత్కాలికముగా చేయు సహాయము. వైద్య సహాయము లభించే వరకు సేదదీర్చుటయే దాని ముఖ్యోద్దేశము. వ్యాది ఎంత చిన్నదయినా, పెద్దదయినా, చిన్న గాయమే అయినా, పెద్ద దెబ్బ తగిలినా ముందుగా కావాల్సింది, చేయాల్సింది ప్రాథమిక చికిత్స. ప్రాణాల్ని కాపాడేది, వ్యాధి తీవతను అదుపుచేసేదే ఈ ప్రథమ చికిత్సే గాయపడిన వారికి ప్రథమ చికిత్స అను శాస్త్రము ఔషధ చికిత్స, శస్త్ర చికిత్స అను వాని ముఖ్య సిద్ధాంతముల ననుసరించియున్నది. ఈ శాస్త్ర జ్ఞానము వలన ఆకస్మికముగా దెబ్బగాని, గాయముగాని తటస్థించినపుడు డాక్టరు వచ్చే లోపల రోగి ప్రాణమును నిలుపుటకు శిక్షణ నొందిన వారికి సాధ్యపడుచున్నది.

**చిన్న గాయాలకు పెద్ద ఉపశమనం ఇలా...**

మారుతున్న కాలానుగుణంగా వ్యాధుల తీవ్రత తెగ పెరుగుతోంది... దీనికి తోడు ఆకస్మికంగా ఇళ్లలో జరిగే వివిధ పరిణామాల వల్ల ఏర్పడ్డ గాయాలకు జరుగుతున్న ప్రమాదాలకు ముందస్తు చికిత్సని మీరే అందించడం ద్వారా వెంటనే ఉపశమనం లభించేందుకు ఇంట్లోనే.... తక్షణ వైద్యం చేసుకోవటం ద్వారా కొంత ప్రమాదం నుండి గట్టెక్కవచ్చు.. అందుకే ఈ రోజుల్లో ప్రతి ఇంటిలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తప్పనిసరి..

**చేయి తెగితే...**

చాలా మంది మహిళలకు ఎదురవుతుందీ సమస్య. అలాంటప్పుడు వెంటనే ధారలా పడుతున్న కుళాయి నీటి కింద చేయిని ఉంచడం మనకు తెలిసిందే. కానీ దానివల్ల రక్తస్రావం మరింత అధికమవుతుంది. అందుకే... గాయమైన చోటును మరోవేలితో గట్టిగా నొక్కి పెట్టాలి. దీన్ని ప్రెషర్ బ్యాండేజీ అంటారు. అలా కనీసం నాలుగు నిమిషాలు ఉంచాలి. క్రమంగా రక్తస్రావం తగ్గుతుంది. ఆ తరువాత పట్టీ లాంటిది చుట్టుకోవచ్చు. నేరుగా పట్టీ చుట్టకుండా దూదిని ఉంచి. ఆ తరువాత పట్టీ కట్టాలి. దూది ఉంచినా కూడా రక్తస్రావం అవుతుంటే దానిపైన మరొకటి ఉంచాలి తప్ప.. మార్చకూడదు.

**నూనె చిందితే...**

వంట చేస్తున్నప్పుడు వేడివేడి నూనె చిందడం... వేణ్నీళ్లు చేయిజారి మీద పడిపోవడం.. వంటి సమ స్యలు కొన్నిసార్లు తప్పవు. ఆ పరిస్థితి ఎదురైనప్పుడు సన్నగా వచ్చే కుళాయి నీటికింద గాయమైన భాగాన్ని ఉంచాలి. ఈ జాగ్రత్త చిన్నచిన్న కాలిన గాయాలకు మాత్రమే. ఎలాంటి ఆయింట్‌మెంట్, క్రీం రాయకూడదు. గాయాలు మరీ ఎక్కువగా ఉంటే మాత్రం.. నిర్లక్ష్యం చేయకుండా వైద్యు ల్ని సంప్రదించాలి.

**కాలు బెణికితే...**

గబగబా ఇంటిపనులు చేస్తున్నప్పుడు, మెట్లెక్కి దిగుతున్నప్పుడు తూలడం, కిందపడటం, కాలు బెణకడం జరుగుతుంటుంది. అలాంటప్పుడు ప్రతీది ఫ్రాక్చర్ కాదు. భరించలేని నొప్పి, వాపు, కాలు కదల్చలేని పరిస్థితి ఉన్న ప్పుడు మాత్రమే ఫ్రాక్చర్ లేదా ఎముక పక్కకు జరిగి ఉండవచ్చని పరిగణించాలి. కేవలం బెణి కితే భయపడాల్సిన అవసరం లేదు. అలాంటప్పుడు వెంటనే నడవడానికి ప్రయత్నించ కూడదు. బెణికిన చోట ఉన్న జాయిం ట్‌పై, కింది భాగాలను ఎట్టిపరిస్థితుల్లో కదలించకూడదు. వెడ ల్పాటి కర్ర లేదా అట్టతో బెణికిన చోటుకు ఆసరాలా చేసుకుని ఆ తరువాత వైద్యుల్ని సంప్రదించాలి. ఈ సూచన ఫ్రాక్చర్‌కూ వర్తిస్తుంది. మెడకు గాయమైతే.. దాన్ని కదల్చకుండా ఉంచాలి. లేదంటే ఆ ప్రభావం వెన్నెముకపై పడవచ్చు. అలాగే తలకు దెబ్బతగిలితే... అంత కన్నా ముందు వాళ్లు స్పృహలో ఉన్నారా లేదా అన్నది నిర్ధారించు కునేం దుకు మాట్లాడించాలి.

**ముక్కు నుంచి రక్తస్రావం..**

పిల్లలకే కాదు.. పెద్దవాళ్లకూ కొన్నిసార్లు ఈ సమస్య ఎదురవుతుంది. దీనిని నియంత్రించాలంటే... తలను కొద్దిగా కిందకు వంచి ముక్కు మధ్య బాగాన్ని వేళ్లతో నొక్కిపెట్టాలి. అలా కనీసం నాలుగు నిమిషాలు ఉండాలి కాబటి.. నోటి నుంచి గాలి తీసుకోవాలి. క్రమంగా రక్తస్రావం తగ్గుతుంది.

**పదార్థం అడ్డు తగిలితే..**

భోంచేస్తున్నప్పుడు.. కాస్త గట్టిగా ఉన్న పదార్థం ఏదైనా శ్వాస తీసుకునే గొట్టంలోకి చేరడం.. ఊపిరి అందక ఇబ్బంది పడటం చాలా మందికి అనుభవమే. ఆ ఉక్కిరిబిక్కిరి తగ్గాలంటే వీపు మీద నెమ్మదిగా కొట్టి నట్లు చేయాలి. లేదంటే కొద్దిగా ముందుకు వంచి, పొట్టపై భాగంలో నొక్కినట్లు చేస్తే చాలు సమస్య అదుపులో వచ్చేస్తుంది.

**కళ్లల్లో దుమ్ము..**

ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు కళ్లల్లో దుమ్ము పడటం సహజం. అలాంటప్పుడు దుమ్ము పడిన కన్నును శుభ్రం చేయాలి. ఆ వెంటనే మెత్తని వస్త్రంతో కంటిని కాసేపు మూసేయాలి. అంతేకానీ రుద్దకూడదు. దానివల్ల కన్ను ఎర్రగా మారిపోతుంది.

**చెవిలో చీమలు దూరితే..**

నేలపై పడుకున్నప్పుడు ఇలాంటి సమస్య ఎక్కువగా ఎదురవుతుంది. దాన్ని బయటకు లాగేందుకు చెవిలో పిన్నులు, ఇయర్‌బడ్స్ లాంటివి పెడితే కర్ణభేరికి హాని తప్పదు. అందుకే చాలా కొద్దిగానీళ్లు తీసుకుని చెవిలో పోసి... ఆ తరువాత ఓ పక్కకు వంచినట్లు చేయా లి. నీళ్లతోపాటు చీమ కూడా వెలుపలికి వచ్చేస్తుంది.

**తీవ్రమైన జ్వరానికి..**

ఈ సమస్య పిల్లల్లో ఎక్కువ. జ్వరంతో ఒళ్లు కాలిపోతున్నప్పుడు చాలామంది తడి వస్త్రాన్ని నుదుటిపై వేస్తుంటారు. బదులుగా ఏం చేయా లంటే.. మరీ మందంగా ఉన్న దుస్తులు ధరించేలా చూడాలి. ఆ తరవాత పడుకోబెట్టి పైన పలుచని దుప్పటి కప్పాలి. మరీ చల్లగా అలాగని వేడిగా లేని గోరువెచ్చని నీటిలో వస్త్రాన్ని ముంచి... శరీర మంతా ఒకేసారి కాకుండా.. చేతులు, కాళ్ల, వీపు, నుదురు.. ఇలా ఒక్కో భాగాన్ని తుడవాలి. క్రమం గా ఉష్ణోగ్రత కొంత వరకు తగ్గుతుంది.

**పిల్లలు కిందపడితే...**

ఆటపాటల్లో భాగంగా పిల్లల మోకాళ్లు, కాళ్లకు తరచూ చిన్న చిన్న గాయాలవుతుంటాయి. ఆ భాగాన్ని ముందుగా యాంటీసెప్టిక్ లోషన్‌తో శుభ్రం చేయాలి. దుమ్ముపడే ఆస్కారం ఎక్కువగా ఉన్నట్లయితే కట్టుకట్టాలి. సాధ్యనమైనంతవరకు ఆ భాగానికి విశ్రాంతి ఇస్తేనే.. గాయం త్వరగా మానుతుంది.

**పాము, కుక్కకాటు..**

సాధారణంగా పాము ఎక్కువగా కాళ్లదగ్గరే కాటేస్తుంది. దాన్నుంచి వచ్చిన విషం మిగతా శరీరానికి చేరకుండా కాటేసిన చోటుకు అటూఇటూ బిగుతుగా కట్టేస్తాం. కానీ అది పొరబాటు. వైద్యులు వచ్చే దాకా కాలును కదిలించకుండా ఉంచాలి. కుక్క కరిస్తే.. ఆ భాగాన్ని ముందుగా నీళ్లతో శుభ్రం చేయాలి. ఆ తరువాత వైద్యుల్ని సంప్రదించాలి.

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు నివారణ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కలమల్ల -2 సచివాలయం పరిధిలోని సరస్వతి విద్యామందిరం హై స్కూల్ నందు సీజనల్ వ్యాధులు నివారనతో పాటు దోమల ద్వారా వచ్చే జ్వరాలపై అవగాహనా సమావేశాన్ని గురువారం నాగముని రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ నిర్వహించారు. మలేరియా జ్వరం లక్షణం చలి జ్వరం రోజు మార్చి రోజు వస్తుందని, ఆడ అనాఫిలుస్ రకం దోమ మలేరియా వచ్చిన వ్యక్తిని కుట్టి ఇతరులకు కుడితే తద్వారా వ్యాపిస్తుందని, డెంగ్యూ జ్వరం ఈడీస్ ఈజీప్తి రకం దోమ వలన వస్తుందని హై ఫీవర్, రక్త కణాలు తగ్గిపోవటం ఈ వ్యాధి లక్షణాలని, రక్త పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకొని చికిత్స తీసుకోవాలని,ఆలస్యం చేస్తే ప్రమాదామని, దోమతేరాలు తప్పకుండ వాడాలని, డ్రై డే ఫ్రైడే తప్పకుండ పాటించాలని తెలిపారు. ఈనెల 17 వతేదిన జాతీయ నూసిపురుగుల నివారణ దినోత్సవం అన్ని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్, అంగన్వాడీ సెంటర్స్ నందు పిల్లలకు రక్తహీనత రాకుండా ఆల్బండాజోలు మాత్రలు మింగిస్తారని, చేతుల పరిశుభ్రత గురించి తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మధుసూదన్ ఏఎన్ఎం సుమతి, ఏం ఐ హెచ్ పి, శిరీష, ఆశ వర్కర్ రామసుబ్బమ్మ పాల్గొన్నారు.

## తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెన్షన్

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలోని తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ విధుల్లో నిర్లక్ష్యం వహించి క్రమశిక్షణ ఉల్లంఘించిన వ్యవహారంపై జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు తీవ్రంగా పరిగణించారు. ప్రాథమిక విచారణ అనంతరం హెడ్ కానిస్టేబుల్ జి. వెంకటేశ్వర్లు (హెచ్.సి 1379), కానిస్టేబుల్ సి.జి గంగాధర్ బాబు (పి.సి 563)లను సస్పెండ్ చేస్తూ ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు గురువారం ఉత్తర్వులు జారీచేశారు.

## వీర రాజకీయ జీవితానికి తెర పడింది

### సిపిఎం నాయకుడు శ్రీనివాసరెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా భారతదేశంలోని లౌకిక ప్రజాస్వామ్య పురోగమనాలకు కూడా తీరని లోటు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కామనురు శ్రీనివాసులు రెడ్డి నేడు ఒక పత్రికా ప్రకటనలో సంతాపం తెలియజేశారు వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ భయాందోళనలను నిర్భయంగా ఎదుర్కొన్న విప్లవ విద్యార్థి నుంచి దేశమంతటా గౌరవించే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడి వరకు కామ్రేడ్ ఏచూరి జీవితం భారత రాజకీయాల్లో ప్రకాశవంతమైన అధ్యాయాలలో ఒకటి అన్నారు. కామ్రేడ్ ఆర్గనైజర్, సోషలిస్ట్, పొలిటీషియన్. తనకు అప్పగించిన బహుముఖ బాధ్యతలన్నింటినీ అద్భుతంగా నిర్వహించారు. రైతులు మరియు ప్రాథమిక ప్రజల విముక్తి కోసం తన రాజకీయ జీవితాన్ని త్యాగం చేసిన ఆయన సంఘ్ పరివార్, మతతత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరులో సవాళ్ళను దీటుగా ఎదుర్కొన్నాడు. అనేక దశలలో, అతను జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే రాజకీయ ఎత్తుగడలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు అని తెలిపారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి సీపీఎంకు ఎప్పటికీ పూడ్చలేని లోటు. వ్యక్తిగతంగా ఇది చాలా బాధాకరమైన సందర్భం.

## లబ్ధిదారులు సంజాయిషీ పత్రాలను ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలి

### మున్సిపల్ కమిషనర్ రాముడు

పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నోటీసులు అందిన గృహాలు మంజూరైన లబ్ధిదారులు సంజాయిసి పత్రాలను అందజేయాలి అని మున్సిపల్ కమిషనర్ రాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా పక్కా గృహాలు మంజూరు చేసిన లబ్దిదారులను ప్రాథమిక విచారణ నిమిత్తం 2385 మంది అనర్హులుగా గుర్తించి, వారికి నోటీసులు జారీ చేసి వారి యొక్క సంజాయిషీని తగిన ఆధారములతో గత నెలలో పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ అందించాలని తెలియ జేసినప్పటికీ సుమారు 931 మంది లబ్ధిదారులు ఇంత వరకు సంజాయిషిని సమర్పిం చలేదన్నారు. కావున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంజాయిషి సమర్పించని లబ్దిదారులకు మరొక అవకాశం కల్పించడం జరిగిందన్నారు .సంజాయిషీ పత్రాలు అందించని లబ్ధిదారులు ఈనెల 12వ తేదీ నుండి 13వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆర్డిఓ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు. సంజాయిషీ పత్రాలు సమర్పించని లబ్ధిదారులను అనర్హులుగా ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# వరిలో మేలుకువలు లాభాలకు బాటలు

## ఏడిఏ నరసింహారెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : రైతులు వరిలో మెలకువలు తెలుసుకుంటే అధిక లాభాలు పొందవచ్చునని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు గురువారం కమలాపురం మండలం లోని గంగవరం గ్రామంలో పర్యటించి వరి పొలాలను పరిశీలించడం జరిగినది. ఈ కార్య క్రమంలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు వరి పంటలో మెలకువలు తెలుసుకోవాలని దాని ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. వరిలో ఆకు ముడత, కాండంతోలుచు పురుగు ను అక్కడక్కడా వరి పొలంలో ఆశించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీని నివారణకు గాను వరి పైరు నాటి నెలరోజుల లోపల ఉంటే కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా/ లీటర్ నీటికి కలిపి మొదల్లు తడిచేవిధంగా పిచికారీ చేసుకోవాలని తెలిపారు. వరి పైరు నాటి నెల రోజులు పైన ఉంటే ఫ్లూబెండమైడ్ 0.2 ఎం.ఎల్/ లీటర్‌కి లేదా క్లోరంట్రానిలిప్రోల్ (కోరాజన్) 0.3 ఎం.ఎల్/ లీటర్ నీటికి కలిపి మొక్క మొదల్లు తడిచే విధంగా పిచికారీ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటకృష్ణ గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది.

# పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల సర్కిల్ పోలీస్ స్టేషన్ ను కర్నూల్ కోయ ప్రవీణ్ తనిఖీ చేశారు. పలు కేసులకు సంబంధించిన రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జూదం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదు అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించ రాదన్నారు.తన పరిధిలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్,మరియు అక్కడ ఉన్న స్థితిగతులను, పరిస్థితులను చూడడం కోసమే సందర్శించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, సిఐ శ్రీనివాసులు, పోరుమామిళ్ల కలసపాడు ఎస్సైలు కొండారెడ్డి, చిరంజీవి, ఏఎస్ఐ మూర్తి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేలు నియోజక వర్గంలో అభివృద్ధి పై మంత్రి లోకేష్‌తో చర్చించిన టీడీపి నేతలు.



కలసపాడు:మేజర్ న్యూస్: కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గానికి చెందిన టిడిపి యువ నాయకుడు చెరుకూరి రవికుమార్ గత కొన్ని రోజుల క్రితం విజయవాడ నగరంలో వచ్చిన వరదల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం, ఇల్లు, వాహనాలు కోల్పోయి రోడ్డున పడటంతో వారిని ఆదుకునే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కడప జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి, కలసపాడు మండలానికి చెందిన టిడిపి యువ నాయకుడు, ఆర్మీ మాజీ ఉద్యోగి ప్రహల్లాద రెడ్డి తో కలిసి రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందించి నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి మంత్రి నారా లోకేష్ గారికి వివరించడం జరిగిందని కలసపాడు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఓబులాపురం రాజు తెలియజేశారు.

# నేడు ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి రాక

వేంపల్లె, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి నేడు వేంపల్లెకు రానున్నారు. రూ. 7.90 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఉర్దూ జూనియర్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొనున్నట్లు ప్రిన్సిపాల్ రవి వెల్లడించారు. అలాగే విధ్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీ రంగనాథ స్వామి



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల శ్రీరంగనాథ స్వామి నూలు పుజా ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు తన దేవేరులతో కలిసి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు శశిధర్, రాజసింహాల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు కూడా వారు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ, పలువురు ధర్మకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్చి 31 లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

## ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్

ముద్దనూరు మేజర్‌న్యూస్: గతంలో మంజూరై ఇంతవరకు పూర్తి కాకుండా వివిధ దశల్లో ఉన్న న ఇళ్ల నిర్మాణాలను 2025 సంవత్సరం మార్చి 31 నాటికి పూర్తి చేయాలని ఆ తర్వాత ఇల్లు కట్టుకున్న ప్రభుత్వ నిధులు వచ్చే ప్రసక్తి ఉండదని ఈ విషయమై సంబందిత లబ్ధిదారులు జాగ్రత్తపడి త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ముద్దనూరు ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్, హౌసింగ్ ఏఈ రవికుమార్ తెలిపారు. 2025 సంవత్సరం మార్చి 31 నాటికి ఆ పథకం ముగుస్తుందని వివరించారు. గతంలో ముద్దనూరు మండలానికి మొత్తం 984 ఇళ్ల మంజూరు కావడం జరిగిందని, వీటిలో 612 ఇల్లు పూర్తి అయ్యాయని, అయితే బేస్ మెంట్ లెవెల్ కు తక్కువ 64 ఇళ్లు ఉన్నాయని, బేస్మెంట్ లెవెల్ లో 206 ఇళ్ల నిర్మాణాలు న్నాయని, రూఫ్ లెవెల్లో 74 ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని, పైకప్పు పూర్తయిన ఇళ్ల నిర్మాణాలు 28 ఉన్నాయని, తెలిపారు. ఈ విషయం స్పందించి ఆయా లబ్ధిదారులు త్వరితగతిన తమ ఇళ్ల, నిర్మాణాలను పూర్తి చేసుకొని ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాగ్రత్త పడాలని వివరించారు

# పంట నమోదు మరియు ఈ-కేవైసీకి ఈ నెల 15 చివరి తేది

## లింగాల మండలం వ్యవసాయధికారి రమేష్



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని రైతులు ఈ ఖరీఫ్ 2024లో సాగు చేసిన ప్రతి పంటనుకు సంబంధించి పంట నమోదు, ఈ కేవైసీ ,కి చివరి తేది ఈ నెల 15 వరకు ఉందని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ వివరించారు గురువారం వెలిదండ్ల రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి అ గ్రామంలో జరుగుతున్న ఈ -పంట నమోదు మరియు ఈ కేవైసీ, కార్యక్రమాన్ని పరిశీలించి ఇప్పటి వరకు మండల%శీ%లో 5682 మంది రైతులకు 18500 ఎకరాలలో పంట నమోదు చేయడం జరిగింది అలాగే 4429 మంది రైతుల ఈ కేవైసీ, చేయడం జరిగింది అని మాట్లాడారు.ఇంకా పంట నమోదు కానీ రైతులు ఎవరైనా ఉంటే పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదుతో పాటు ఈ కేవైసీ.కూడా చేసుకోవాలని దీనికి చివరి తేది ఈ నెల 15 కాబట్టి రైతు సోదరులు గమనించి ఈ కేవైసీ ,చేసుకోవాలని తెలిపారు.పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# సి ఎస్ ఐ రాయలసీమ డయాసిస్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ




కడప మేజర్‌న్యూస్: కడప సిఎస్ఐ రాయలసీమ డయాసిస్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు ఆదుకునేందుకు రైట్ రెవ పి ఐజక్ వరప్రసాద్ బృందం ముందుకు కదిలింది. 1400 వందల విలువగల 2000 కిట్ల నిత్యవసర సరుకులు విజయవాడకు పంపడం జరిగింది. బుధవారం ఈసందర్భంగా బిషప్ ది రెవ రైట్ పి ఐజక్ వర ప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ అధ్యక్ష మండలంలోని చర్చిల ద్వారా సమకూర్చడం జరిగింది. ఏదైనా విపత్తు జరిగినప్పుడు రాయలసీమ అధ్యక్షుడు మండలం ముందుంటుందన్నారు. తదనంతరం నిత్యవసర సరుకులు ఉన్న ఐచర్ను ప్రార్థన చేసి విజయవాడ పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ చర్చి పాస్టర్స్ పి శాంతి స్వరూప్,రెవ వి విక్టర్ బాబు, పి జాకోబ్ ప్రశాంత్, పి సుశాంత్, అన్నిస్ మోజెస్, సి బి జె రస్సెల్ కిరణ్, మనోహర్ బాబు, టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు, పి డానియల్, సిహెచ్ దేవప్రసాద్ బాబు, డి దేవశికామణి యూత్ మెంబర్లు అజిత్, సుధీర్,చింటూ, చిన్ను పాల్గొన్నారు..

# గ్రామాల్లో కొలువు దీరిన బొజ్జా గణపయ్యలు



కలసపాడు, మేజర్ న్యూస్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా కలసపాడు మండలం లో ప్రజలు భక్తులు బొజ్జ గణపయ్య విగ్రహాల ను సుదూర ప్రాంతాల నుండి తమ నివాస గ్రామాల పొలిమేర లో నుండి విగ్రహాలను తెచ్చిమేళతాళములతో ఊరేగింపు గా ఆయా గ్రామాల్లోనికి ఆహ్వానించారు. గురువారం ఆరవ రోజు ప్రత్యేక పూజలు జరిపి వినాయక స్వామి విగ్రహాలను కలసపాడు మండలం లోని కలసపాడు గ్రామం తో పాటు అన్ని గ్రామాల్లో విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్బంగా ప్రతి గ్రామము నందు బొజ్జాగణపయ్య విగ్రహాలు నిలువబెట్టి స్వామివారి దీవెనలు పొందేందుకు ప్రజలు మహిళలు యువకులు పిల్లలు పాల్గొని పూజలు నిర్వహించ డంతో పాటు మేళ తాళములు డప్పువాయిద్యాల సందడిలో ప్రజలు భక్తులు స్వామి వారి దీవెనలు పొందాలని పలువురు,ఆకాంక్షింశారు. ,భక్తులు పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు.గ్రామ,మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వినాయకుని పూజ పురస్కారాలు నిర్వహించారు.భక్తులు పాల్గొని స్వామివారి దీవెనలు ఆశీర్వాదాలు స్వీకరించారు. మండలంలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు మండలంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగార్జున పోలీస్ సిబ్బంది శంకర్ జగదీష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజధాని లో రాష్ట్రమంత్రి నారా లోకేష్‌ను కలిసిన నాయకులు



కలసపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేశ్ బాబు ను కలసపాడు మండలం లోని ఎగువ తంబళ్లపల్లె యువ నాయకుడు ప్రహ్లాద రెడ్డి రాష్ట్ర రాజధాని అమరావతిలో తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తో పాటు మంత్రివర్యులు నారా లోకేష్ ను కలిసి అభినందనలు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలో నిజమైన కార్యకర్తలకు చాలా అన్యాయం జరుగుతుందని కలసపాడు మండలంలోని పలు అంశాలపై పూర్తిగా వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు నారా లోకేష్ కూడా సానుకూలంగా స్పందించి ఒక నెల రోజుల లో మంచి రోజులు బద్వేల్ కు రాబోతున్నాయని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి సారూ...!

## పది రోజులుగా త్రాగునీరు రాక ఇబ్బందులు పడుతున్న రెండు గ్రామాల ప్రజలు

చెన్నూరు, మేజర్‌న్యూస్ : చెన్నూరు మండల పరిధిలోని గోపవరం,శివాలపల్లి హరిజనవాడ గ్రామాలకు గత పది రోజులుగా త్రాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. గురువారం గ్రామ ప్రజలు విలేకరులతో మాట్లాడుతూ రెండు గ్రామాల్లో దాదాపు 180 కుటుంబాలు ఉన్నాయన్నారు. పది రోజులుగా గ్రామానికి సక్రమంగా తాగునీరు సరఫరా చేయడం లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.చుట్టూ నీరు ఉన్న త్రాగడానికి నీరు లేక కిలో మీటర్ దూరంలో ఉన్న కాశీ విశ్వనాథ స్వామి గుడి వద్దకు వెళ్లి ద్విచక్ర వాహనాల్లో తెచ్చుకుంటున్నామని తెలిపారు.నెలకు కనీసం రెండు సార్లు అయిన నీటి సమస్య వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రెండు గ్రామాల్లో దాదాపు 400 పాడి పశువుల ఉన్నాయని గత పది రోజులుగా త్రాగునీరు రాక పశువులకు త్రాగునిటీ కోసం బయట నుండి తెచ్చుకుంటునామన్నారు.నీటి సమస్య వచ్చిన ప్రతిసారి స్థానిక సర్పంచ్ మరమ్మతులు చేస్తున్నారని మరమ్మతులు చేసిన కూడా మరల కొద్దీ రోజులకు త్రాగునిటీ సమస్య వస్తుందని ఆలా కాకుండా సంబంధిత అధికారులు త్రాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలని రెండు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్ ను చరవాణిలో సంప్రదించగా త్రాగునిటీ సమస్య తన దృష్టికి రాలేదన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులపై కేసు నమోదు

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : మండలంలోని యోగివేమన యూనివర్సిటీలో విద్యార్థులు గెస్ట్ హౌస్ భవనం లోని కిటికీల గ్లాస్ అద్దాలు పగలగొట్టారని రిజిస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలియజేశారు విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును సాధించుకోవాలని అలాగే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి గౌరవాన్ని మంచి పేరును తీసుకురావాలని ఎప్పుడు గొడవల జోలికి వెళ్లకూడదని గొడవలకు దూరంగా ఉండాలని చదువులు పట్ల శ్రద్ధ కనబరచాలని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు

# డీఐజీ కోయ ప్రవీణ్‌ను కలిసిన రితీష్ రెడ్డి, మంచూరు



గోపవరం మేజర్ న్యూస్: బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు వచ్చిన కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ గారిని బద్వేల్ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మంచురీ సూర్య నారాయణ రెడ్డి, బద్వేల్ పట్టణ మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి ఈ సందర్భంగా డిఐజిని పూల మొక్కతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్, రూరల్ సిఐ నాగభూషణం యాదవ్, ఎస్సైలు శ్రీకాంత్, రవికుమార్, సత్యనారాయణలు పాల్గొన్నారు

# కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలోని విద్యార్థులు క్షేత్ర పర్యటన

## విద్యార్థులకు ఉచిత శిక్షణ ఉపాధి - ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష



కడప మేజర్‌న్యూస్: కడప అల్మాస్ పేటలోని ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రాన్ని పిఎంకెకె కోటిరెడ్డి ప్రభుత్వ మహిళ కళాశాలలోని బిఎ విద్యార్థులు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు సందర్శించడం జరిగిందని కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీం భాష అన్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధానమంత్రి కౌశల్ కేంద్రంలో పని చేస్తున్న షేక్ కైరునిషా అంజుమ్ పాహిమా భానులు తమ కళాశాల యొక్క పూర్వ విద్యార్థులు కావడం తమకెంతో గర్వకారణం అని అన్నారు, ఈ క్షేత్ర పర్యటన ద్వారా ప్రస్తుతం తమ కళాశాల విద్యార్థులు కూడా ముందు ముందు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు, అనంతరం అర్థశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జి విజయలక్ష్మి మాట్లాడుతూ జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎంకెకె ) స్కిల్ ఇండియాలో భాగంగా ప్రధానమంత్రి కౌశల్ శిక్షణ కేంద్రం వారు సింక్రో సర్వ్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు అనే కార్యక్రమం కింద నిరుద్యోగులైన గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువతి యువకులకు ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని దర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న వివిధ నిరుద్యోగ యువతీ యువకుల యొక్క అనుభవాలను తెలుసుకొని తమ కళాశాల విద్యార్థులను కూడా వారి డిగ్రీ పూర్తయిన తర్వాత ఇలాంటి శిక్షణ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ పొంది, ఆర్థిక సహాయము పొంది ఒక స్వయం ఉపాధి ద్వారా ఆదాయము సంపాదించాలన్న ఉద్దేశముతో తమ కళాశాల అర్థశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో ఈ శిక్షణా కేంద్రాన్ని సందర్శించడం జరిగిందన్నారు, విద్యార్థులతో పాటు అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏం. గురు మోహన్ రెడ్డి, టి శ్రీనివాసులు రెడ్డి, నాగవేణిలు నైపుణ్య అభివృద్ధి శిక్షణా సంస్థను సందర్శించడం జరిగిందన్నారు, ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు క్షేత్రస్థాయి అనుభవాన్ని అక్కడ శిక్షణ పొందుతున్న వ్యక్తుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు, వివిధ రకాల బుట్టల అల్లికలు, కుట్టు మిషన్, గార్ల్యాండ్ మేకింగ్ (పూలదండల తయారీ) మొదలగు శిక్షణ పద్ధతుల గురించి తెలుసుకొని తమ విద్యార్థులు ఎంతో ప్రేరణ పొందడం జరిగిందని తెలియజేశారు, ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో నైపుణ్య శిక్షణ గురించి ఇంకో సర్వ్ ఎన్ఎస్ డిసి సంస్థ అధిపతి షేక్ అంజుం మరియు ఇతర సిబ్బంది విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు, ప్రధానమంత్రి విశ్వకర్మ శిక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉచితంగా అందిస్తున్నటువంటి ఈ సదవకాశాన్ని చక్కగా వినియోగించుకుని భవిష్యత్తులో స్వయం ఉపాధి పొంది నిలబడి సొంతంగా ఆదాయం ఆర్జించే దిశగా అడుగులు వేయాలని ముఖ్యంగా మహిళలు కేవలం వంట ఇంటికే పరిమితం కాకుండా ఈ శిక్షణా సంస్థ ద్వారా సరైన శిక్షణ పొంది స్వయం ఉపాధిని పొందినట్లయితే మహిళా సాధికారతతో మహిళా ఉద్యమకారులుగా తయారు కావడమే కాకుండా మరి కొంతమందికి తాము స్థాపించిన స్వయం ఉపాధి సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారవుతారని సింక్రో సర్వ్ ప్రధానమంత్రి కౌశల్ కేంద్ర సంస్థ అధికారి షేక్ కైరునిస అంజుమ్ తెలియజేశారు.

# నింగికెగిసిన ఉద్యమ తార, విప్లవ కెరటంమా..! నీకు జోహార్లు : సీపీఐ(యం)



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: సిపిఐ ఎం పార్టీ కేంద్ర కమిటీ పొలిటి బ్యూరో సభ్యులు సీతారాం ఏచూరి గత కొన్ని రోజుల అనారోగ్య సమస్యల ద్వారా ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఆయన కన్నుమూయడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీలకు తీరని శోకసంద్రం అని లిజమ్మలమడుగు సిపిఎం పట్టణ కార్యదర్శి గోపాల దాస్. ఏసుదాసు దిగ్భ్రాంతి వ్యక్తంలి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న సిపిఎం స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. అనంతరం ఆయన గురించి మాట్లాడుతూ సీతారాం ఏచూరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ముఖ్య కార్యదర్శి ఈయన తల్లిదండ్రులు, ఏచూరి సర్వేశ్వర సోమయాజులు, కల్పకం సంతానం. సీతారాం ఏచూరి (75), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి. ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ యోధుడు. భారత కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో (మార్క్సిస్ట్) పార్లమెంటరీ వర్గపు నాయకుడు. విశాఖపట్నంలో జరిగిన సీపీఎం మహాసభల్లో అతను పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. సీనియర్ కామ్రేడ్ ఎస్.రామచంద్రన్ పిళ్లై పోటీ నుంచి వైదొలగటంతో సీతారాం ఎన్నికైనట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ ప్రకటించారు.1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సభ్యునిగా చేరారు. అత్యవసర పరిస్థితికి కొంతకాలం ముందు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ విద్యార్థి నాయకునిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కింది. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.ఆయన విద్యాభ్యాసమంతా ఢిల్లీ లోనే సాగింది. దిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించాడు. సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయ్యారు. ఫలితంగా జేఎన్‌యూలో పీ.హెచ్.డీ లో చేరినా, డాక్టరేటు పూర్తి చేయలేకపోయారు. పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావటంతోపాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారు. సమస్యలను సభ దృష్టికి తేవడానికి పార్లమెంటును అడ్డుకోవడాన్ని ఏచూరి సమర్థిస్తారు. ప్రజాస్వామ్యబద్ధ పాలనలో చట్టబద్ధమైన అంశమని పేర్కొంటారు. 2015 మార్చి 3న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించింది. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణాని సిపిఎం పట్టణ కమిటీ ఘన నివాళి, లాల్ సలాములు, రెడ్ సెల్యూట్ తెలుపుతున్నది. మతతత్వాన్ని పార్లమెంటులో గీటుగా ఎదుర్కొన్న ఏచూరి, భారతదేశ ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర, సోషలిస్టు రాజ్యాంగాన్ని కాపాడటానికి ఆయన అహర్నిశలు కురిచేసారని వారు కొనియాడారు. భారతదేశంలో కార్పొరేట్ల దోపిడీకి సహకరిస్తున్న ప్రభుత్వాల విధానాలను చట్టసభల్లో మరియు బయట తూర్పాడబట్టి ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన మార్క్సిస్టు మేధావిగా గుర్తింపు పొందారని వారు కొనియాడారు. ఈ సంతాప సభలో పట్టణ సీపీఐ(యం), కమిటీ సభ్యులు వినయ్,విజయ్, నరేంద్ర ,శేఖర్, ఆధాం, బాబు, హుస్సేన్, భీమ తదితరులు పాల్గొన్నారు.